# రాష్ట్ర పథక సంచాలకులు, సమగ్రశిక్షా, ఆంధ్రప్రదేశ్ వారి కార్యావర్తనములు

## ప్రస్తుతం:కె.వెట్రిసెల్వి , ఐ.ఎ.ఎస్.

ఆర్.సి.నెం.SS-16021/8/2020-MIS SEC –SSA తేది: 14 -08-2020

**విషయం:**సమగ్రశిక్షా 'జగనన్న విద్యా కానుక' విద్యార్థులకు కిట్లనుక్షేత్ర స్థాయిలో పంపిణీ కొరకు – జిల్లా విద్యాశాఖాధికారులకు, సమగ్ర శిక్షా జిల్లా అదనపు ప్రాజెక్టు కో- ఆర్డినేటర్లకు, సమగ్ర శిక్షా సీఎంవోలకు, అసిస్టెంట్ సీఎంవోలకు, మండల విద్యాశాఖాధికారులకు, ప్రధానోపాధ్యాయులకుమార్గదర్శకాలు.

నిర్దేశములు: 1. ఆర్.సి.నెం.SS-16021/8/2020-MIS SEC –SSA తేది: 16 -07-2020
2. ఆర్.సి.నెం.SS-16021/8/2020-MIS SEC –SSA తేది: 17 -07-2020
3. ఆర్.సి.నెం.SS-16021/8/2020-MIS SEC –SSA తేది: 30 -07-2020

***

## ఆదేశములు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2020- 21 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లోని ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతోన్న అందరు విద్యార్థులకు సమగ్రశిక్షా ఆధ్వర్యంలో**'జగనన్న విద్యా కానుక'** పేరుతో ప్రతీ విద్యార్థికి పలు వస్తువులతో ఒక కిట్ అందించబోతున్న విషయం తెలిసిందే. ఈ కిట్లను రూపొందించే కార్యక్రమం కోసం అందరు జిల్లా విద్యాశాఖాధికారులకు, సమగ్ర శిక్షా జిల్లా అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్లకు, సమగ్రశిక్షా సీఎంవోలకు, అసిస్టెంట్ సీఎంవోలకు, మండల విద్యాశాఖాధికారులకు, ప్రధానోపాధ్యాయులకు దిగువ సూచనలు ఆదేశించడమైనది.

**అందరు అధికారులు గమనించవలసినవి:**

1. రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే కిట్ లోని అన్ని అంశాల సరఫరా దాదాపు చాలా పాఠశాలల్లో జరుగుతూంది.

2. ఈరోజు నుంచి అన్ని అంశాలకు సంబంధించిన సరఫరా ఇంకా వేగవంతం అవుతుంది.

3. 13.8.2020వ తేదీన గౌరవ విద్యాశాఖ మంత్రివర్యులు, పాఠశాల విద్యా ముఖ్యకార్యదర్శి, పాఠశాల విద్య డైరెక్టర్, సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు గార్లు జరిపిన సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం వెంటనే అన్ని రకాల అంశాలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అప్పగించవలెను.

4. ప్రధానోపాధ్యాయులు వాటిని కిట్లగా రూపొందించే కార్యక్రమాన్ని ప్రారంభించాలి.

5. ఇందుకు సమగ్ర శిక్షా జిల్లా అదనపు ప్రాజెక్టు కో- ఆర్డినేటర్లు, సీఎంవోలు, ఇతర జిల్లా సెక్టోరియల్ అధికారులు, మండల విద్యాశాఖాధికారులు అందరు ప్రధానోపాధ్యాయుల కోసం ఈ కార్యక్రమానికి సంబంధించిన మార్గదర్శకాలు రూపొందించి, పూర్తి స్థాయిలో వారి సమస్యలు తెలుసుకొని పరిష్కారాలు చూపుతూ సహకరించాలి.

6. మండల రిసోర్సు కేంద్రాలకు(MRC)వచ్చిన వస్తువులను పాఠశాల వారీగా మండల విద్యాశాఖ అధికారులు (MEO) పంపిణీ చేయాలి.

7. అన్ని అంశాలతో కూడిన కిట్ రూపకల్పన ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది కలిసి పూర్తి చేయాలి.

8. 'మన బడి:నాడు-నేడు' పనులు కారణంగానో లేదా మరే ఇతర కారణాల వల్లయినా ఏ పాఠశాలలోనైనా సరైన సౌకర్యాలు లేకపోతే దగ్గర్లో ఉన్న ప్రభుత్వ కాలేజీల్లో, ప్రైవేటు పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయవచ్చు.

9. మండల రిసోర్సు కేంద్రాల (MRC) నుంచి పాఠశాలలకు కిట్ లోని అంశాలుచేర్చేందుకు అయ్యే రవాణా ఖర్చులను అవసరమైన మేరకు సమగ్ర శిక్షా భరిస్తుంది. ఈ మొత్తాన్ని పాఠశాల కాంపోజిట్ నిధుల ద్వారా విత్ డ్రా చేసుకోవచ్చు.

**(DPO, SMC, CRC, MRCలకు చెందిన ఆంధ్రాబ్యాంకు ఖాతాలనిల్వ వివరాలు జతపరచడమైనది).**

10. ముఖ్యంగా గమనించవలసినది.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందిని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని భాగస్వామ్యం చేయాలి.

11. జిల్లా విద్యాశాఖాధికారి, జిల్లా సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ ప్రతి రోజు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలి.

12. ముఖ్యంగా రాష్ట్ర కార్యాలయం నుంచి కానీ, గౌరవ విద్యాశాఖామంత్రి వారి కార్యాలయం నుంచి కానీ, గౌరవ ముఖ్యమంత్రి వారి కార్యాలయం నుంచి కానీ ఏ అధికారి ఎప్పుడు ఫోన్ చేసి ఆ జిల్లా సంబంధించిన కిట్ లోని అన్ని అంశాల సరఫరా గురించి,కిట్ల రూపకల్పన గురించి సమాచారాన్ని అడిగితే జిల్లా అధికారులు ఎటువంటి తడబాటు లేకుండా వెంటనే చెప్పగలిగే విధంగా సన్నద్ధమై ఉండాలి.

13. ప్రతి రోజు ఉదయం 11 గంటల లోపు జిల్లా కార్యాలయం నుంచి రాష్ట్ర కార్యాలయానికి రిపోర్టు అందజేయాల్సి బాధ్యత జిల్లా అధికారులదే.

14. అందుకున్న కిట్ లోని అన్ని అంశాల వారీగా మండలాల వారీ రిపోర్టులు తయారు చేయాలి.

(annexure **జత పరచడమైనది)**

15. ముఖ్యమైన విషయం డాష్ బోర్డులో మండల విద్యాశాఖాధికారులు లాగిన్ లో పలు మండలాల్లో వచ్చిన వస్తువుల వివరాలను సరిగా అప్ డేట్ చేయడం లేదు. లాగిన్ వివరాలు సమగ్రశిక్షా రాష్ట్ర అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్లు ప్రతి రోజూ దీనిని మండలాల వారీగా తనిఖీ చేయాలి.

**(లాగిన్ వివరాలు జతపరచడమైనది)**

ఉదా: ఇంతవరకు 1 నుంచి 8వ తరగతులకు సంబంధించిన యూనిఫాం దాదాపు 8 లక్షల మంది విద్యార్థులకు ప్యాకెట్లు సరఫరా జరగగా, అందులో సగం కూడా మండల విద్యాశాఖాధికారులు అప్ డేట్ చేయలేదు. ఇటువంటి విషయాలను తీవ్రంగా పరిగణలోకి తీసుకోబడుతుంది.

16. సరఫరా వివరాలను ట్రాన్సపోర్టర్స్ ద్వారా రాష్ట్ర కార్యాలయంలో ప్రతిరోజు పర్యవేక్షించడం జరుగుతూంది. కానికొందరు మండల విద్యాశాఖాధికారులు వారికి అందిన వస్తువుల వివరాలు కూడా సరిగా తెలియజేయలేకపోతున్నారు.

17. ఇలాంటి సమస్యలన్నింటిని జిల్లా అధికారులు మండల విద్యాశాఖాధికారులతో చర్చించి పరిష్కరించాలి.

## <u>వస్తువులవివరాలు సరిగా నమోదు చేయని మండలాలు</u>

18. నిన్నటి (13.8.2020) వరకు గమనిస్తే రాష్ట్ర కార్యాలయానికి సమాచారం ఇవ్వడంలో మరియు డాష్ బోర్డులో అప్ లోడ్ చేయడంలో సరిగా పర్యవేక్షణ లేని జిల్లాలు విశాఖపట్టణం, నెల్లూరు, ప్రకాశం, కడప. ఇందులో కొందరు నిన్నటి నుంచి కాస్త మెరుగు పడ్డారు.

19. కిట్ లోని వస్తువులు అందినప్పటికీ సరిగా వివరాలు ఇవ్వని మండలాల జాబితా ఇందులో జతపరచడమైనది.

20. ప్రతి జిల్లాలో పలు మండలాల్లో ఈ విధమైనటువంటి సమస్యలు ఉన్నాయి. ఆ మండల విద్యాశాఖాధికారులకు జిల్లా అధికారులతో చర్చించి వారికి మార్గనిర్దేశం చేయాలి.

21. ముఖ్య గమనిక: అన్ని స్థాయిల్లో అధికారులు ప్రతిరోజూ ఉదయం మొదటి గంట, సాయంత్రం చివరి గంట 'జగనన్న విద్యాకానుక'కు సంబంధించిన అన్ని అంశాలను పర్యవేక్షించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**రాష్ట్రంలోని అందరూ జిల్లా విద్యాశాఖాధికారులు, సమగ్రశిక్షా అడిషనల్ ప్రాజెక్టు కో- ఆర్డినేటర్లు పూర్తి శ్రద్ధతో పై ఆదేశాలను అత్యంత జాగరూకతతో అమలు చేయవలసిందిగా ఇందుమూలంగా ఆదేశించడమైనది.**

**రాష్ట్ర పథక సంచాలకులు,**
**సమగ్రశిక్షా, ఆంధ్రప్రదేశ్**

1. అందరు జిల్లా విద్యాశాఖాధికారులకు
2. అందరు సమగ్ర శిక్షా అదనపు కో- ఆర్డినేటర్లకు
3. పాఠశాల విద్యాశాఖ కమిషనరు వారికి
4. దీని ప్రతిని ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, పాఠశాల విద్యాశాఖ వారి సమాచారం నిమిత్తం సమర్పించనైనది.
5. గౌరవనీయ పాఠశాల విద్యాశాఖామాత్యుల కార్యాలయంలో ప్రత్యేకాధికారి వారికి.